## శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డ్స్ సేవలు ప్రశంసనీయం




# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 07 డిసెంబరు, 2025 | పేజీలు : 08

### విద్యార్థులు తలదించుకుని చదివితే..

# జీవితాంతం తలెత్తుకొని బతకొచ్చు



**తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే కీలక బాధ్యత**

**విద్యార్థులకు సెల్‌ఫోన్ శత్రువులు, పుస్తకాలు మిత్రులు**

**సోషల్ మీడియా మోజులో పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు:మాజీ మంత్రి హరీశ్‌రావు**

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** విద్యార్థులు చదివే సమయంలో తలదించుకొని చదువుకుంటే ..జీవితాంతం తలనెత్తుకొని బతకవచ్చని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ప్రైవైటు స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో కొండమల్లయ్య గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులదే కీలక బాధ్యత అన్నారు. విద్యార్థులు కష్టంగా కాకుండ ఇష్టపడి చదువి తల్లిదండ్రులు,గురువుల పేరును నిలబెట్టాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, సెల్‌ఫోన్‌లు శత్రువు అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు మంచి మిత్రులని.. పుస్తక పఠనం చిన్నప్పటి నుండి అలవాటు చేయాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యార్థులకు చిన్ననాటి నుండి పుస్తక పఠనంపై ఆసక్తిని కల్పిస్తారన్నారు. పుస్తకాలతో విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతున్నారన్నారు.

సెల్‌ఫోన్ అవసరానికి తప్పా..ఆనవసరానికి వాడుకోవద్దన్నారు. సోషల్ మీడియా మోజులో పడి మంచి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. కష్టపడితే సమాజంలో గొప్ప వారిగా ఎదగవచ్చన్నారు. తల్లిదండ్రులను సక్రమంగా చూసుకోని

తరువాయి 2లో

## వెల్ది మోడల్ స్కూల్‌లో కీచక ఉపాధ్యాయుడు సస్పెన్షన్



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని వెల్ది గ్రామంలో గల మోడల్ స్కూల్లో 9,10వ తరగతులకు సాంఘిక శాస్త్రం, ఇంటర్ విద్యార్థినులకు సివిక్స్ బోధిస్తూ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న కీచక ఉపాధ్యాయుడు తొండ రామకృష్ణను శనివారం పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ జయశ్రీ సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. గతంలోనే విద్యార్థులు ఫిర్యాదులు చేసినప్పటికీ యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడంతో తల్లిదండ్రులు, ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పాఠశాల ప్రిన్సిపల్ 100కు ఫోన్ చేయగా పోలీసులు అక్కడకు చేరుకుని వారిని శాంతింపజేశారు. విద్యార్థి సంఘాలు, విద్యార్థినుల తల్లిదండ్రులు ఉపాధ్యాయున్ని విధుల నుంచి వెంటనే తొలగించాలని రాతపూర్వకంగా ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే ప్రిన్సిపల్ ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు మోడల్ స్కూల్‌పై ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, మండల ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

**ప్రజాపక్షం/పాపన్నపేట:**స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో నియమావళిని పాటించాలని, ర్యాలీలు. సభలుకు, తహిసిల్దార్ అనుమతి తీసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడు తూ, నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యాయని, ఆయా గ్రా మాల్లో క్యాంపియన్ నడుస్తుందన్నారు. మొదటి పేజ్ ఎ న్నికల కోసం డిసెంబర్ 11 పోలింగ్ ఉన్నందున డిసెంబ ర్ 10 రోజున ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్కు చేరుకోవాలని ఆదేశించారు. మొదటి ఫేజ్‌లో ఆరు మండలాలో సర్పంచి వార్డు సభ్యులకు జరిగే ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరగాలని తెలిపారు. మొదటి పేజ్ లో 14 గ్రామ పంచాయతీల సర్పంచి, వార్డు సభ్యుల, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తయిన కూడా ఆయా గ్రామాల్లో ఎన్నికల నియమావళి కొనసాగుతుందన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులు అందితే ఫ్లైయింగ్ స్కాడ్ టీములు దర్యాప్తు చేసి ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల్లో 100 ఓటింగ్ సాధించాలన్నారు. 100 ఓటింగ్ జరిగిన గ్రామ పంచాయతీలను ఘనంగా సన్మానించి ,ప్రత్యేక బహుమతులు అందిస్తామని తెలియజేశారు. ఓటింగ్ లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో విష్ణు వర్ధన్ తో పాటు ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.



# ఉద్యమకారులకే సర్పంచ్ టికెట్ ఇవ్వాలి

**ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి**

**ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్**

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**ఏటూరునాగారంలో ఆదివాసీ విద్యార్థి సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థులుగా ఏజెన్సీ గ్రామ పంచాయతీలో ఉద్యమకారులకే టికెట్ ఇవ్వాలని తెలియజేశారు. భారతదేశంలో గ్రామాలే వెన్నెముక. గ్రామాలు అభివృద్ధి పదంలో నడిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్ని రాజకీయ పార్టీలు కూడా ఉద్యమకారులకు యువకులకు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాన ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ ఉద్యమకారులు తమ జీవితాలు త్యాగం చేసి ఆదివాసీ హక్కుల కోసం నిరంతరం జాతి కోసం కృషి చేస్తున్న యువకులకు టికెట్ ఇచ్చి గెలిపించుకొనే బాధ్యత రాజకీయ పార్టీలదేనని కంతనపల్లి గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా నామినేషన్ వేసిన విద్యార్థి సంఘం జిల్లా ప్రెసిడెంట్ దబ్బకట్ల శ్రీకాంత్ చాలా అంకితభావంతో పనిచేస్తూ ఎన్ని అడ్డంకులు ఎదరయినా జాతి కోసం నిలబడిన వ్యక్తి అలాంటి 2018....2023 అసెంబ్లీ ఎన్నికలలో సీతక్క గెలుపు కోసం ఎంతో కృషి చేసానని, అతని అధికార పార్టీ టికెట్ ఇవ్వాలని సంఘం నుండి డిమాండ్ చేశారు.

# పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. మూడు దశల్లో పంచాయితీ ఎన్నికలు నిర్వహించనున్నందున చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ పంచాయితీల్లోనూ ఎన్నికల కోడల్ యథాతదంగా అమల్లోనే ఉంటుందని, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించరాదని, ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండే విధంగా అధికారులు ఆదేశాలు



ఇవ్వాలన్నారు. ఈ నెల 11,14,17 తేదీల్లో జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్నాయన్నారు.

ఎన్నికల విధులు చాలా కీలకం

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో విధులు చాలా కీలకం అని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాష షేక్ అన్నారు. శనివారం బండ్లగూడెంలో జరిగే పిఒల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించి పలు అంశాల మీద పిఒలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా ఎన్నికల నిర్వాహణ పకడ్బందిగా జరగాలన్నారు. ఎన్నికల విధులు చాలా కీలకమైదని, ప్రతి అంశంపై క్షుణంగా అవగాహన కల్పించుకొని విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, అంత సామాగ్రి సరిగా ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లీస్ట్ బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పిఒ డైరీ నింపడం, ఫార్మ్‌లా ఎలా నింపాలి, ఎజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వాహణ, సర్పంచ్ ఉప సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్లన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ రవీందర్, ఎంపిడిఓ పాల్గొన్నారు.

# పల్లెల్లో పోటా పోటీ ప్రచారాలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో ప్రచారాలు పోటి పోటీగా సాగుతున్నాయి. ఉదయం నుండే మైకుల మూతలతో పల్లెలు మారుబోగుతున్నాయి. గ్రామాలలో వరి కోతల పనులు ఉండడంతో ప్రజలు ఉదయమే పనులకు వెళతారని ఉద్దేశంతో అభ్యర్థులు ఉదయం నుండి ప్రచారం సాగిస్తున్నారు.కొన్ని గ్రామాలలో విరుపపార్టీల అభ్యర్థులు తారసపడుతున్నారు. మండలంలోని 41 గ్రామ పంచాయతీలో ప్రచారం జోరుగా సాగుతున్నాయి. మరిమిట్లలో బానోత్ పూర్ణచందర్ బానోత్ విజయకుమార్ కోబ ల్ తండా భాస్కర్ శ్రీను బానోత్ అనుష మోహన్‌నాయక్ వేంగంపేట పబ్బాత్య సురేందర్ గుగుతో జవహర్లాల్ భూపతిపేట అజ్మీర స్వామి రవికుమార్ చిన్న ఎల్లాపురం బాలునాయక్ బాల గ్రామాలలో అభ్యర్థులు తమ సోంత ఎజెండాతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతుండగా ఎక్కువ గ్రామాలో కాంగ్రెస్ పార్టీ రెబల్ బెడద తప్పలేదు కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ రెబల్ పోటి చేస్తుండగా టిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థికి మద్దతు పలుకుతున్నాయి.ఈసారి ఎన్నికలలో యువకులే ఎక్కువ సంఖ్యలు పోటి పడుతుండగా గ్రామాలలో స్థానిక సంస్థల సమరం ఆసక్తికరంగా మారింది

# ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్రవి చిత్రాలు

పొద్దంతా ప్రచారం రాత్రంతా జాగారం

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నాన్న తంటాలు పడుతున్నారు. పొద్దెన్నే 6 గంటలకు ప్రచారం ప్రారంభించి రాత్రి అయిన తర్వాత ఓటర్లకు మద్యం సీసాలతో ముంచుతూ జాగారం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికలలో ప్రధాన పార్టీలు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు పొద్దున్నే ఊరంతా కలియ తిరుగుతూ ఓ అన్న ఓఅక్క ఓతాత అవ్వ అంటూ వరుసలు కలుపుతూ మీ ఓటు మాకే మనమంతా ఒకటే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. మాములుగా అయితే ఇంటి దగ్గర కూడా రానీయని నాయకులు నేడు వాళ్ళ గుమ్మముల దగ్గరికి వెళ్లి వాళ్ళు బయటికి వచ్చేంతవరకు వెయిట్ చేసి వాళ్ళింట్లో ఛాయలు టీఫిన్లు తాగుతూ మీరు మావారే అంటూ మంచిగా చేసుకునేందుకు చూస్తున్నారు. ముఖ్యంగా తమ పంచాయతీ తండాల నుండి బతుకు దెరువు కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్ళిన వారి కుటుంబ సభ్యుల వివరాలను బంధువుల ద్వారా తెలుసుకోని వారిని ఆశ్రయిస్తూ తమకు మద్దతు తెలపాలని ఎన్నికల రోజు ఓటు వేసేందుకు వస్తే అన్ని మంచి చెడ్డ చూసుకుంటామని హామీలు ఇస్తున్నారు. ముఖ్యంగా మెజార్టీ ప్రజలు పట్టణల్లో ఉంటుండగా వారి మీదనే దృష్టి పెడితే ఓట్లు ఎక్కువ పొందచ్చని దానిపైనే ఫోకస్ పెట్టారు.ఒకప్పుడు ఎన్నికలకు ఖర్చు చేయాలంటే పైసలు తరలించాలి. అయితే నేడు కాలం మారింది.ప్రచారశైలి మారింది దానికి అనుగుణంగానే అభ్యర్థులంతా అప్డేట్ అయ్యారు. తమకు మద్దతు తెలిపే వారికి కొరికల చిట్టాలపై సైన్ చేస్తూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. అయితే ఎన్నికల నిబంధన ప్రకారం తాము ఖర్చు చేసే ప్రతి రూపాయికి గెలిచిన తర్వాత లెక్కలు చూపించాల్సి ఉంటుంది.దీంతో ఎన్నికల ఖర్చు చేసే డబ్బు వేరే మార్గాల ద్వారా మళ్లిస్తున్నారు ఓటర్లకు ప్రధానంగా తమ అనుచరులు బంధువులు పార్టీ నేతలు కార్యకర్తలు ద్వారా డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు ఏది ఏమైనా పల్లెల్లో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకోంది.

# రామప్ప దేవాలయాన్ని సందర్శించిన హైకోర్టు జడ్జి



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హై కోర్టు జడ్జి ఈ వి వేణుగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు ఆలయ మండపంలో వారిని ఈవో బిల్లా శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. వారి వెంట ములుగు భూపాలపల్లి జడ్జిలు సూర్య చంద్రకళ, రమేష్ బాబు, తహసీల్దార్ గిరి బాబు, సిఐ లు సురేష్, ఎస్సై చల్ల రాజు, ఈవో శ్రీనివాస్, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీస్, రెవిన్యూ, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది, టూరిస్ట్ పోలీస్ లు తదితరులు ఉన్నారు

# నిధులు మంజూరు చేయడం హర్షణీయం

**ప్రజాపక్షం/తొర్రూరు:** డివిజన్ కేంద్రంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముకుందారావ్, మాజీ డీజీపీ వెంకటరత్నంలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శనివారం మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాలో పర్యటించిన ఈవీ వేణుగోపాల్‌ను మర్యాదపూర్వకంగా తొర్రూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా తొర్రూరు కోర్టుకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తికి మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు గూడూరు బాలిక నందిని

ప్రజాపక్షం/గూడూరు; రాష్ట్ర స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14 ఇయర్స్ విభాగంలో ప్రతిభ ఘనపరిచి జాతీయస్థాయిలోకి సెలెక్ట్ అయ్యి ప్రతిపకనపరిచింది.గూడూరు మండల బాలికల పాఠశాల విద్యార్థిని నందిని వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన కున్సోత్ నందిని 9 వ తరగతి సబ్ జూనియర్ స్థాయిలో నిజామాబాద్ నాగార్జునసాగర్లలో ప్రతిభ కనబరిచి ఎస్జి ఎఫ్ఐ అండర్ 14 ఇయర్స్ విభాగంలో హైదరాబాదుకు ఆడిన నందిని జాతీయస్థాయిలో సెలెక్ట్ అయి జనవరిలో జరిగే జాతీయ టీం తరుపున ఆడబోతుంది,అదేవిధంగా అదే పాఠశాలకు చెందిన హైమావతి ఎడో తరగతి అండర్ 14 ఇయర్స్ విభాగంలో షాట్ పుట్ హైదారాబాద్‌లో జరిగిన దాంట్లో ప్రతిభ కనబరించింది. వాలిబాల్ లో వాంకుడోత్ చైతన్య 9వ తరగతి కబడ్డి సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయిలో నాగార్జునసాగర్ హైదారాబాదులో ఆడి మంచి ప్రతిభను కనపరచడం జరిగింది. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు టీ అమృత మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడాన్ని బట్టి సంతోషం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో హస్టల్ వార్డెన్ వరలక్ష్మీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు లక్ష్మీ ఉపాధ్యాయ బృందం పిల్లలను అభినందించి ప్రోత్సహించారు.

# దుబ్బతండా కాంగ్రెస్ సర్పంచ్‌గా విజయ ఏకగ్రీవం

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని దుబ్బతండా పంచాయతీ పోరులో కాంగ్రెస్ బలపర్చిన బాదావత్ విజయ లింబానాయక్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాదావత్ రవీందర్ పోటీ నుంచి తప్పుకోవడంతో కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఒక సర్పంచ్ చేరింది. సర్పంచ్ స్థానంతో పాటు తండా పంచాయతీల్లోని ఎనిమిది వార్డులకు గాను ఏడు వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ప్రస్తుత ఎన్నికల్లో తండాకు చెందిన పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ తండావాసులు సమావేశమై చర్చించుకొని ఏకగ్రీవానికి అంగీకరించారు. శనివారం నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు కావడంతో బరిలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి పోటీనుంచి వైదొలిగాడు. ఈ నెల 11న అధికారికంగా ఏకగ్రీవాన్ని ప్రకటించనున్నారు. పార్టీలకతీతంగా దుబ్బతండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా తనను ప్రకటించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్డెన్ సెర్చ్‌లో గుడుంబాపై దాడులు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగా తేజవత్ రాంసింగ్ తండా గన్యాచక్ర తండాలలో గూడూరు ఎస్ఐ గిరిదర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ జరిగింది.ఈకాటన్ సెర్చ్‌లో అక్రమంగా నిల్వ ఉంచి తయారు చుస్తున్న గుడుంబా బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.ఈసందర్భంగా ఎస్ఐ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు మరో నాలుగు రోజుల సమయం ఉందని ప్రజలను ప్రలోభ పెట్టే ఏ విషయంతోనైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎవరైనా హద్దులు దాటితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ గిరిధర్ రెడ్డి హెచ్చరించారు.

# ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్

**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లాలో గ్రామ పంచాయి ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయేంత వరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి దశ పోలింగ్‌తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తర్వాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. అందువలన మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామ పంచాయ తీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు చట్ట ప్రకారం చర్యలు



తీసుకుంటామని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామ పంచాయితీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసిసి నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# వికాస్ పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే



**ప్రజాపక్షం/తొర్రూరు:** పట్టణ కేంద్రంలోని వెలికట్ట శివారులో ఉన్న వికాస్ హైస్కూల్‌లో శనివారం ఫ్రూట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల పండ్లతో జంతువులు, దేవుళ్లు, పూలతో ఆకృతులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతీ రోజుల పండ్లను తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. సీజనల్‌గా లభించే పండ్లను ప్రతీ ఒక్కరూ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కెవిరెడ్డి, శ్రీలత, ప్రిన్సిపాల్, వేణుమాధవ్, వైస్ ప్రి న్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్ భాగమే

## హోంగార్డ్స్ రైసింగ్ డే వేడుకల్లో జిల్లా ఎస్పి డా. శబరీష్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** 63వ హోంగార్డ్స్ రైసింగ్ డే ను పురస్కరించుకొని, జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో శనివారం రైసింగ్ పరేడ్ ఘనంగా జరిగింది. జిల్లా ఎస్పి డా.శబరీష్ హోంగార్డ్స్ గౌరవ వందనం స్వీకరించి, పరేడ్ ఇన్స్పెక్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, అంతర్గత భద్రతలో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ఏర్పాటైనదే హోంగార్డ్ వ్యవస్థ అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో, శాంతి–భద్రతల పరిరక్షణలో, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చేస్తున్న కృషికి అదనపు బలం అందించేందుకు స్వచ్ఛంద సేవా భావంతో పనిచేసే, శిక్షణ పొందిన సిబ్బందే హోంగార్డ్స్ అని, హోంగార్డ్స్ కూడా పోలీస్ వ్యవస్థలో భాగమని, వారి సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది అన్నారు. హోంగార్డ్స్ సిబ్బంది రోజువారీ వేతనాన్ని రూ.921 నుండి రూ.1000కి పెంచడం, పరేడ్ అలవెన్స్‌ను రూ.100 నుండి ₹200కు పెంచడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఆక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సహకారంతో రూ.33 లక్షల హెల్త్ కవరేజ్ అందించబడుతోందని పోలీసు సిబ్బందితో సమానంగా రైన్ కోట్, ఉలెన్ జాకెట్ వంటి అవసరమైన సామగ్రి అందించబడం జరుగుతోందని ఎస్పి తెలి పారు. యాక్సిడెంటల్ భీమా ప్రయోజనాలు అందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ, అసాధారణ మరణం పొం దిన 23మంది హోంగార్డ్ కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయబ డం జరిగిందన్నారు. పోలీస్ సేలరీ ప్యాకేజ్‌లో భాగం గా యాక్సిడెంటల్ డెత్‌కు రూ.30 లక్షలు, ఇద్దరు పిల్లల చదువుకోసం ఒక్కొక్కరికి రూ.2 లక్షలు ఆర్థిక ప్రయోజనం కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు. అడ్మిన్ డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, ఏ.అర్ డిఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, అర్.ఐలు భాస్కర్, సోములు అనిల్, నాగేశ్వర్రావు, అర్.ఎస్.ఐ శేఖర్ హోమ్ గార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ప్రచారంలోకి దూసుకెళ్లుతున్న సిపిఎం అభ్యర్థి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**సిపిఎం పార్టీ పసర గ్రామ సర్పంచ్ అభ్యర్థి దేవేంద్ర రాజేష్ గెలిపించడం ద్వారానే గ్రామ అభివృద్ధి చెందుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సూడి కృష్ణారెడ్డి అన్నారు శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ గత35 సంవత్సరాలు సిపిఎం సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించారని అన్నారు.ఎంతో ప్రయాసలకు ఓర్చి ఏర్పాటు చేసిన రెండు రూపాయల వాటర్ ప్లాంట్ మూసివేశారని అన్నారు గ్రామంలో గతంలో సిపిఎం సర్పంచి ఆధ్వర్యంలో ఎనిమిది బోర్లు గతంలో ఉంటే ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు వాటి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయని మోటార్లు పనికిరాకుండా పోయాయని తెలిపారు అంతర్గత రోడ్లను విస్మరించారని ఆరోపించారు వీధిలైట్లు లేక గ్రామమంతా చీకటి మంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రజల గోసని పట్టించుకోని ఈ కాంగ్రెస్ గ్రామపంచాయతీ పాలకుకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు సిపిఎం పార్టీ బలపసిచిన రాజేష్ దేవేంద్రలను గెలిపించడం ద్వారా గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొంటుందని తెలిపారు గ్రామ అభివృద్ధి కమీటీ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ నిధులకు జవాబుదారీగా ఉంటుందని ప్రజల పక్షనా సిపిఎం పార్టీ అభ్యర్థి సనప దేవేంద్ర రాజేష్ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిచి గ్రామాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ సర్పంచ్ అభ్యర్థి దేవేంద్ర రాజేష్ తీగల ఆగిరెడ్డి పోదిళ్ల చిట్టి బాబు మురళి క్యాతం సూర్యనారాయణ ఉపేంద్ర చారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**ప్రజాపక్షం / జనగామ:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి జనగామ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగింది. చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు ధన్వంతి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో పార్నంది వెంకటస్వామి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, నీర్మాల రాములు, గిరిమల్లె రాజులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. అంబేద్కర్ ఒక్కరవాడు కాదని అందరివాడనే విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం వలనే తెలంగాణ రాష్ట్రం సిద్దించిందని, ఎక్కడా లేని విధంగా తెలంగాణ సచివాలయానిక అంబేద్కర్ పేరు పెట్టుకోవడంతో పాటు ఎక్కడా లేని విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలతోనూ తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని డిసిసి అధ్యక్షురాలు ధన్వంతి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడంతో పాటు జిల్లాలో కమ్యూనిటి భవణ నిర్మాణం కోసం కృషిచేయాలని డాక్టర్ సిహెచ్ రాజమౌళి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, పార్నంది వెంకటస్వామి, గిరిమల్లె రాజు పిలుపునిచ్చారు. జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిసి నాయకలు ఉడుత రవి యాదవ్, పసులు ఎబెల్, నీర్మాణ రాములు కరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి జిల్లా అధ్యక్షులు పులి శేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు బొట్ల వెంకటేష్, బొట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ కార్యాలయంలో**
జనగామలోని సిపిఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి జరిగింది. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. సమానత్వం, న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జనగామ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు మురారికర్ సుదర్శన్, దాయా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఊడుగుల కిష్టయ్య, గాదెపాక రాంచందర్, బొట్ల నర్సింగరావు, మల్లిగారి మదు, మల్లిగారి రాజు, తిప్పారపు విజయ్, గాదెపాక రాంచందర్, మిద్దెపాక స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్దల నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, కౌన్సిలర్ వాంకుడోతు అనిత, తిప్పారపు విజయ్‌కుమార్, రా జు, సిద్దులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివరాజ్ యాదవ్, పి సిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సుధాకర్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రాజమౌళి, వంగాల కళ్యాణి, మల్లారెడ్డి, మేడే శ్రీనివాస్, లొక్కుంట్ల ప్రవీణ్, ఉడుత రవియాదవ్, కొత్త కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి నెక్కొండలో రాజ్యాంగ నిరాత్మ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నెక్కొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, ఉపాధ్యక్షులు పొలిశెట్టి బాను, ఏజిపి బండి శివ కుమార్, మార్కెట్ డైరెక్టర్‌లు రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు. ఈ సందర్భం గా సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, రావుల రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో విద్య అవకాశాల విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు.

**ములుగులో:**అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంఎస్‌పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ అంబేద్కర్‌కు శనివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మడిపల్లి శ్యాం బాబు మాదిగ అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని, రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మడిపల్లి శ్యాంబాబు మాదిగ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయనతో పాటు ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్, అమ్మ బాబా ఖాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాబాఖాన్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి సాగర్, ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి రవీందర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు సమ్మయ్య, కాకి రవిపాల్, గోవు నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మంగపేటలో:**ములుగు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా దళిత సోదరుల ఐక్యతలో రాజ్యాంగ వ్యూహకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు అంబరాన్నాంటాయి. వాడ వాడలా ఆయన వర్ధంతి వేడుకలను కుల మతాలకతీతంగా అందరీ సమన్వయంతో పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ములుగు నియోజకవర్గంలోని 10 మండలాలలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బాలింతలకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో లో గల అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు పొలిట్ బ్యూరో సభ్యుడు చిట్టీమల్ల సమ్మయ్య విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత విద్యాభ్యాసం అభ్యసించి, రాజ్యాంగ నిర్మాతగా పేరు పొంది, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసి రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని పానీష్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య బిక్షపతి, బానోత్ రవి, బానోత్ సంజీవ్, బానోత్ వీర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు చిన్నల లక్ష్మి నారాయణ, పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు కాశిబుగ్గలో శనివారం సమావేశమై అజంజాహి మిల్ కార్మిక సంఘం ఈ నెల 12వ తేదీ నాటికి ఒక సంవత్సరం అయినందున పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొనుటకు అన్ని పార్టీలు, ప్రజా సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగింది. కార్మిక భవనంకు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన పర్మిషన్లు రద్దు పరచాలని, అలాగే అదే స్థలంలో ప్రభుత్వం నూతన కార్మిక భవనం నిర్మించారని, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు వ్యక్తులు డిమాండ్ చేశారు. అందులో భాగంగానే డిసెంబర్ డిసెంబర్ 16న కార్మిక భవనంను కూల్చి వేసిన స్థలంలో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని తీర్మాణం చేశారు. అలాగే 318 మంది కార్మికులకు అంజజాహి మిల్లు స్థలంలోనే పట్టాలివ్వాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపరిరక్షణ సొసైటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మ ణ్ మా నాన్న అజంజాహిమిల్ గ్రూప్ కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, మాజీ మేయర్ టి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంఎల్ఏ వన్నాల శ్రీరాములు, కాశిబుగ్గ, జేఏసి కన్వీనర్ కొణతం కృష్ణ, ఎంసిపిఐయూ నగర కార్యదర్శి మాలోతు సాగర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షులు జనగం కుమారస్వామి, పౌరహక్కుల సంఘం నాయకులు కొంపెల్లి ప్రవీణ్, అజంజాహి మిల్ బదిలీ కార్మికుల సంఘం నాయకులు గుత్తికొండ రవి, అంకం వెంకటేశ్వర్లు, గద్దల శ్యామ్, న్యూడెమోక్రసీ నాయకులు అప్పారావు, ఐఎఫ్‌టియూ జిల్లా నాయకులు , మానవ హక్కుల సంఘం నాయకులు , ఏఐటియూసి జిల్లా కార్యదర్శి, బిజెపి నాయకులు సముద్రాల పరమేశ్వర్, రఘునారెడ్డి, కోట సతీష్, పి సత్యనారాయణ, మానవ హక్కుల సంఘం నాయకులు, చుక్క ప్రశాంత్ ఏటిఎఫ్‌డిఎస్ నాయకులు, బి కిరణ్, జి రాములు, ఏఐటియూసి నాయకులు ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో జోరుగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం



**ప్రజాపక్షం/ములుగు:**గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతుంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థి పోశాల అనిత వీరమల్లుల ప్రచారం కొరకు మాజీ రెడ్‌కో చైర్మన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించి ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించి గ్రామాభివృద్ధికి ఐదు సంవత్సరాలు కృషి చేస్తానని ప్రజల వద్దనే ఉండి ప్రజాపాలన పని చేస్తానని ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవం

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యాయి. సర్పంచ్ గా లంబాడి అరుణ ఉప సర్పంచ్‌గా గోదాల పెంటారెడ్డి వార్డు సభ్యులుగా శ్రీనివాస్ రెడ్డి, అనురాధ అనసూయ ప్రభాకర్, రాజు, హంస చర్లపల్లి గ్రామస్తులందరూకలిసిఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

## రామాయంపేట మండలంలో 27వార్డులు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మండలంలో సర్పంచు, వార్డు సభ్యుల ఎన్నిక కోసం నామినేషన్లు వేసిన అభ్యర్థుల ఉపసంహరణ శనివారంతో ముగిసింది. సాయంత్రం 5గంటల తర్వాత మండల పరిషత్ కార్యాలయం వద్ద పోటీలో ఉన్న అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను అతికించారు. 16 గ్రామ పంచాయతిలకుగాను 70 మంది బరిలో ఉన్నారు. 138 వార్డు స్థానాలకు 27 వార్డులు ఏకగ్రీవం కాగా మరో 111 వార్డులకు 275 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎంపిడివో షాజిలోద్దీన్ తెలిపారు. అత్యధికంగా అక్కన్నపేట, కాట్రియాల, కోనాపూర్, ఆర్.వెంకటాపూర్ గ్రామాల్లో 7గురు చొప్పున సర్పంచు అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## ఏకశిలా డిజి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఏకశిలా డిజి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లవ కుమార్, ఇంచార్జి మేడం స్వప్నలత, విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా ఏకశిల విద్య సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి అందరికి స్వయం పరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వాళ్ల ఎక్స్పీరియన్స్ ను తోటి విద్యార్థులతో షేర్ చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీఈఓగా లతా, ఎంఈఓ గా సాత్విక డైరెక్టర్ గా వరుణ్ తేజ్ వైస్ ప్రిన్సిపాల్ గా మహంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా చేయడానికి సమగ్ర చర్యలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పారదర్శకంగా అందించేందుకు మండల వ్యవసాయ శాఖ సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు ఏడీఏ పరుశురాం నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఔట్‌లెట్‌లో రైతు రిజిస్టర్ విధానం ప్రతి ఎరువుల విక్రయ కేంద్రంలో రైతుల వివరాలను నమోదు చేసే రైతు రిజిస్టర్‌ను తప్పనిసరిగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మండలానికి అవసరమైన యూరియా పూర్తిగా సరిపడా లభ్యంగా ఉందన్నారు. ప్రస్తుతం 654 మెట్రిక్ టన్నుల యూరియా మండలానికి ప్రత్యేకంగా మంజూరు చేయబడిందన్నారు. రైతులు భవిష్యత్ అవసరాల కోసం సంచులను నిల్వ చేయకుండా పంట అవసరానికి తగ్గట్టుగా మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.

# హామీల అమలులో... కాంగ్రెస్ సర్కార్ విఫలం

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:**అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో ఘోరంగా విఫలం చెందినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప రెడ్డి విమర్శించారు. ధర్మారెడ్డిపల్లిలో శనివారం సర్పంచ్ అభ్యర్థి శ్రీనివాస్‌కు మద్దతుగా ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పదేళ్ల కాలంలో అప్పటి సిఎం కెసిఆర్ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి సకల వసతులు కల్పించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీటి సరఫరా చేయడంతో పాటు సిసి రోడ్లు, మురికి కాలువలు నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, బస్టాండ్ నిర్మాణం, విద్య, వైద్యం తదితర రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి పేద వర్గాల అభ్యున్నతి కోసం పరితపించినట్లు తెలిపారు. అయితే హామీలు గుప్పించి గద్దెనెక్కిన సిఎం రేవంత్ రెడ్డి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుండగా, ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, ఎంపిపి మాజీ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతుల పరిశీలన

### ఎంసిహెచ్ఆర్‌డి జెడి డాక్టర్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ లోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో జూనియర్ అకౌంటెంట్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తుండగా, శనివారం ఎంసిహెచ్ఆర్‌డి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన రికార్డులను పరిశీలించగా, 42 మంది జూనియర్ అకౌంటెంట్లు తాము పొందిన తర్ఫీదును వివరించారు. ముఖ్యంగా ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తోపాటు ఉద్యోగులు ఎవరైనా చనిపోతే వారికి అందించాల్సినటువంటి బెనిఫిట్స్, అలాగే అకౌంట్ కు సంబంధించిన రికార్డులు, వాటి నిర్వహణ, మరియు స్ట్రాంగ్ రూంకు సంబంధించిన వివరాలపై స్థానిక ట్రెజరీ అధికారులు వారికి అవగాహన కల్పించారు. అనంతరం కోమటిబండలోని మిషన్ భగీరథ హెడ్ వర్క్స్ వారు పరిశీలించగా, ఈ కార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ రాజేశ్వరి, సీనియర్ లెక్చరర్ నాగరాజు, కోర్సు ఫ్యాకల్టీ బాలరాజు, స్థానిక ట్రెజరీ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా కాదు సేవకురాలిగా పని చేస్తా

### ఆరెగూడెం సర్పంచ్ అభ్యర్థి వెన్నవరం చైతన్య హనుమంత్ రెడ్డి



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామ సర్పంచ్ గా తెలంగాణ ఉద్యమకారుడు, నికార్స్ అయిన బీ ఆర్ఎస్ నాయకుడు వెన్నవరం చైతన్య, హనుమంత్ రెడ్డి నామినేషన్ వేశారు. గ్రామంలో పేద ప్రజల మౌలిక వసతులు, తాగునీటి సమస్య, డ్రైనేజ్ సమస్య పెన్షన్, రేషన్ కార్డ్ రానివారికి తక్షణం ఇప్పిస్తానని చైతన్య రెడ్డి తెలియజేశారు. వేన్నవరం హనుమంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో సొంత ఖర్చులతో బిఆర్ఎస్ పార్టీని అత్యంత క్లిష్ట సమయంలో ముందుకు తీసుకువెళ్లాడు. గ్రామంలో అందర్నీ కలుపుకు పోతానని ప్రతిక్షణం ప్రజల సమస్యలపై స్పందిస్తానని, కుల మతాల కతీతంగా అభివృద్ధి చేస్తానని చైతన్య హనుమంత్ రెడ్డి తెలియజేశారు. ఒకసారి ప్రజలు అవకాశం ఇస్తే ఆరెగూడెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని ప్రజలను వేడుకున్నాడు.

# రాష్ట్రంలో బడుగుల అభ్యున్నతికి కాంగ్రెస్ పెద్దపీట

### పిసిసి పరిశీలకులు గంప వేణుగోపాలరావు



**ప్రజాపక్షం/గజ్వేల్:**ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాగా, అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ హక్కుతో అండగా నిలిచిన ఆయన భారతజాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతారని పిసిసి పరిశీలకులు గంప వేణుగోపాలరావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకల్లో పాల్గొని వారు మాట్లాడారు. భారత దేశానికి దశాదిశా చూపించిన డాక్టర్ అంబేద్కర్ అన్ని వర్గాలు ఆరాధించదగ్గ మేధావి అని కొనియాడారు. ముఖ్యంగా దేశం ఏర్పడిన తొలినాళ్లలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన సమాజంలోని నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎనలేని సేవలందించినట్లు తెలిపారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన ఆయన ప్రపంచ మేధావులలో ఆయన ఒకరిని గుర్తు చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాల్సిందేనని, అయితే కొన్ని పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నట్లు విమర్శించారు. దేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా, సామాజిక, సంఘసంస్కర్తగా, ఆర్థికవేత్తగా, న్యాయవాదిగా దళితులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసినట్లు చెప్పారు. కాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సమాజంలో అట్టడుగున నిలిచిన దళిత బహుజనుల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్నిరకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు కరుణాకర్ రెడ్డి, సయ్యద్ మతిన్, నంగునూరి సత్యనారాయణ, రమేష్ గౌడ్, గుంటకు శ్రీనివాస్, షరీఫ్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం:కలెక్టర్



**ప్రజాపక్షం/పాపన్నపేట:**పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మండల కేంద్రమైన వెల్దుర్తి రైతు వేదికలో శనివారం ఎంపిడిఓఉమాదేవి ఆధ్వర్యంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనర్ అంజాగౌడ్ ప్రిసైడింగ్ అధికారులు వార్డులో నిర్వహించాల్సిన విధులను, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక లో బ్యాలెట్ పత్రాలనును ఎలా ఉపయోగించాలో తెలిపారు. ఓటర్లు వచ్చినప్పుడు ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి. నింపాల్సిన ఫారాలను తెలపడం జరిగింది. ఈ ఎన్నికల శిక్షణలో మండల విద్యాధికారి సీతారాం వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఎంపీఓ నవీన్ పంచాయతీ సెక్రటరీ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌లో అక్షర విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/రామాయంపేట:**ఈనెల 4,5 తేదిల్లో మెదక్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి వైద్య వైజ్ఞానిక ప్రదర్శనలో బాగంగా రామాయంపేట పట్టణానికి చెందిన అక్షర స్కూల్ విద్యార్థులు చక్కటి ప్రతిభను కనబరిచారు. (సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం)లో బాగంగా రసాయనాలను వాడకుండా సహజ పద్దతులతో వ్యవసాయాన్ని ఎలా చేయవచ్చో తెలిపే ప్రదర్శనలను వినూత్న రీతిలో తయారు చేసి జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని జిల్లా విద్యాదికారి చేతుల మీదుగా అక్షర స్కూల్ విద్యార్థులు అందుకున్నారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్‌రెడ్డి, డైరెక్టర్లు కరుణాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## వాహనాల తనిఖీ ముమ్మరం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు వాహనాలతనికి ముమ్మరం చేశారు. శనివారం మండల కేంద్రం లోని రహదారిపై ఎఫ్ఎస్‌టి అధికారులు మహేష్ కుమార్, ఏఎస్ఐ గాలయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు మద్యం, ఇతర బహుమతులు రవాణా చేసే అవకాశం ఉన్నందున నిఘా పెంచామన్నారు.

## రాజ్యాధికారమే అంబేద్కర్‌కు అసలైన నివాళి

**ప్రజాపక్షం/నర్సంపేట:**రాజ్యాధికారమే అంబేద్కర్ కు అసలైన నివాళిఅని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఉద్యమించాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు, లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి తేజ వాసు నాయక్, ఎంఎస్పి పార్టీ రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఆగబోయిన రవి, తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావీద్, డిపిటిపిఎస్ జాతీయ అధ్యక్షులు అందె రవి మాదిగ, బిసి సంఘం రాష్ట్ర నాయకులు సాంబరాజు మల్లేశం, బిసి సంఘం రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంటి వీర ప్రకాష్, అవినీతి నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి కుమార స్వామి గౌడ్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్ధూ డిపిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ లు అన్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా దళిత రత్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ వ్యవహరించగా పలు సంఘాల నాయకులు హాజరై అంబేద్కర్ వి గ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు.

## భారీగా నామినేషన్‌లు.. మొదలైన బుజ్జగింపులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల గ్రామాలలో భారీగా సర్పంచ్ అభ్యర్థులకు వార్డ్ మెంబర్లకు నామినేషన్లు దాఖలైనాయి. ఆశావహుల మధ్య బుజ్జగింపుల పర్వం మొదలై నది. రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచి వార్డ్ మెంబర్లు 2025 ఎన్నిక సందర్భంగా ఆత్మకూరు మండల పరిధిలోని గ్రామాలలో సర్పంచులకు వార్డ్ మెంబర్లకి భారీగా నామినేషన్ల వేయడం జరిగినది.. చివరి దశ నామినేషన్లు శుక్రవారంతో ముగియడంతో సర్పంచి ఆశావాహులు రెబల్ గా వేసిన అభ్యర్థులను బరిలో దిగిన అభ్యర్థులు మధ్య బేరసారాలు బుజ్జగింపులు మొదలైనవి.. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆసక్తిగా ఎవరు బరిలో ఉంటారని, సర్పంచ్ పదవి అదృష్టం ఎవరికి దక్కుతుందోనని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు.

## గణపురంలో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కటుకూరి రాధిక శ్రీనివాస్ లను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని నాయకులు కార్యకర్తలు కోరారు. అనంతరం కటుకూరి రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తానని ప్రజలకు సర్పంచ్ బాధ్యతను వహిస్తానని ప్రజలు తమ అమూల్యమైన ఓటును తన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 63వ హోంగార్డ్స్‌డే పురస్కరించుకొని ఘనంగా రైసింగ్ పరేడ్ నిర్వహణ

### జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** 63వ హోంగార్డ్స్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు రైసింగ్ పరేడ్ నిర్వహించారు. హోంగార్డ్స్ వందనం స్వీకరించి పరేడ్ ఇన్స్పెక్ట్ చేసిన జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్ మాట్లాడుతూ ప్రజల రక్షణ అంతర్గత భద్రతలో పోలీస్ శాఖకు తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో 1946 డిసెంబర్ స్వచ్ఛంద ఏర్పాట్లైనదే హోంగార్డ్ వ్యవస్థ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ చేస్తున్న కృషికి అదనపు బలం అందించేందుకు స్వచ్ఛంద సేవా బావంతో పనిచేసి శిక్షణ పొందిన సిబ్బందే హోంగార్డ్స్ అని హోంగార్డ్స్ కూడా పోలీస్ వ్యవస్థలో భాగమని వారి సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది అన్నారు.హోంగార్డు సిబ్బంది రోజువారి వేతనాన్ని రూ321 నుండి రూ. 1000కి పెంచడం పరేడ్ అలవెన్స్ ను 100 నుండి 200 లకు పెంచడం జరిగింది. ఆరోగ్య పరిరక్షణ కోసం ఆక్సిస్ బ్యాంక్ ,హెచ్‌డిఎఫ్ సి బ్యాంక్ సహకారంతో 33 లక్షల హెల్త్ కవరేజ్ అందించబడుతొందని పోలీసు సిబ్బందితో సిబ్బంది సమానంగా రైన్‌కోట్ ఉలన్ జాకెట్, వంటి అవసరమైన సామాగ్రి అందించబడం జరుగుంది .అర్హత కలిగిన హోంగార్డ్ సిబ్బందికి డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరుపై పరిశీలన కొనసాగుతొందని త్వరలో కొత్త హోంగార్డ్స్ నియామకాలుచేపట్టడనికి సన్నహాకాలు జరుగుతున్నాయని అన్నారు. సిబందిని ఉదేశించి మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా మీకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి ఉన్నతాధికారులకు ప్రశంసలు పొందాలని విది నిర్వహణలో ఉత్తమ ప్ర తిభ చూపిన హోంగార్డ్స్ సిబ్బందికి రివార్డ్స్ ద్వారా ప్రోత్సహి ంచడం జరుగుతుందన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉ త్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశా రు.

## ఎన్నిక ప్రవర్తన నియమావళి చివరి దశ వరకు కొనసాగుతుంది

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడ్డి :**జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశలుగా నిర్వహించబడుతున్న నేపథ్యంలో మొదటి దశ పోలింగ్ పూర్తియిన గ్రామ పంచాయతీలకు వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎత్తివేయబడదని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకు గ్రామీణ ప్రాంతాలన్నింటిని ఎంసిసి కొనసాగుతుందని ఆమె స్పష్టంచేసారు. మొదటి,రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు సహా ప్రజలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎంసిసి ఉల్లంఘించినట్లు సంబందితులపై నిబందనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తమ పరిధిలోని గ్రామ పంచాయతీలలో ప్రజలకు చివరి దశ ఎన్నికలు పూర్తయ్యేవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అవగాహన కల్పించాలని రిటర్నింగ్ అధికారులు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## అక్రమ పద్ధతిలో పరిశ్రమ భూములల్లో ఇన్నార్ నిర్మాణం

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :**నూతన పారిశ్రామిక విదానం పైన మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటు కేటీఆర్ తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమ పద్ధతిలో పరిశ్రమ భూములను లాల్లో ఇన్నార్ నిర్మాణం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన పారిశ్రామిక విదానం పైన కేటీఆర్ మాట్లాడడం సిగ్గు చేటు కోలుకుని నరసింహ రెడి అద్యక్షులు సంగారెడ్డి జిల్లా ఐన్టియుసి పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ శుక్రవారం నాడు పటాన్‌పట్టణంలో టీజీఐఐసి భూముల్లో అక్రమ జిఓలు ద్వారా కేటీఆర్ తన అధికారాన్ని అడ్డం పెటుకొని అక్రమ పద్ధతిలో పారిశ్రామిక అబివృద్ధి శాఖ నుండి అభ్యంతర అనుమతులు లేకుండానే దొడ్డి దారిలో 55 ఎకరాల్లో 4000 వేల అపార్ట్‌మెంట్లకు అనుమతులు ఇచ్చిన బిఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తుతం ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి పైన పారిశ్రామిక విదానంపై నిన్న జిడిమెట్ల పారిశ్రామిక వాడల్లో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నమన్నారు. 2020 సంవత్సరంలో కేటీఆర్ హుడా చట్టాలను ఉల్లంఘించి అనుమతులు ఇస్తే విదానాలపై అప్పటి పరిశ్రమల అభివృద్ధి టీఎస్ఐఐసి కి పిర్యాదు చేస్తే 2023 ఎన్నికల ముందు ఎన్ఓసిఇచ్చారని అది కూడా కేటీఆర్ పట్టడితోనే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక అవినీతికి పాల్పడి నట్లు స్వయానా కేటిఆర్ పోదరి రాష్ట్రం మొత్తం తిరుగుతూ చెప్పుతున్న కేటీఆర్ కి సిగ్గురావడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పిసిసి కార్యదర్శి మతీన్ కాంగ్రెస్ నాయకులు రవి, ముదిరాజ్ యువరాజ్ సాయిలు,పాల్గొన్నారు.

## అభివృద్ధే నా లక్ష్యం

### లఖావత్ మాధవి రమేష్ నాయక్




**ప్రజాపక్షం/హత్నూర :**హత్నూర మండలం కొత్తగూడెం గ్రామంలో శనివారం సర్పంచి అభ్యర్థి లఖావత్ మాదవి రమేష్ నాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పత్రి ఇంటింటికి తిరిగి బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత పది సంవత్సరాలకాలంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపామని మరోసారి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తానని ఓటర్లను కోరారు. విజయం సాదించిన తరువాత ఇదే విధంగా పనులు చేయిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. 5 విద్యుత్ దీపాలు గ్రామంలో ఎవరింట్ల అడబిడ్డ పుట్టిన వారి పేరిట రూ. 5వేలు ఫిక్స్ డిపాజిట్ చేస్తామన్నారు. అదే విధంగా మహిళా భవనం కోసం కృషి కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకునే వారి 21వేలు అందజేస్తామన్నారు. హైటెక్ పరిశ్రమ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యుత్ దీపాలు ,వైకుంటరథం, అదే విదంగా గ్రామంలో అంతర్గత రోడ్లు ,డ్రైనేజ్ ,సీసీ కెమెరాలు, పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇప్పించడం లాంటి కార్యక్రమాలు చేస్తామన్నారు. మినరల్ వాటర్‌ప్లాంటుఏర్పాటు చేస్తామన్నారు. మూడవ సారి బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

## పారదర్శక, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలి

**ప్రజాపక్షం/గణపురం:**శనివారం గణపురం మండలం లోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులు, స్టేజి 2 అధికారులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయి తీ ఎన్నికలు నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే సిబ్బ ంది శిక్షణా తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని సూచించా రు. ఎన్నికలు నిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎ లాంటి చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రశాంతం గా నిర్వహించాలని తెలిపారు. 10 వ తేదీన పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు అదేరోజు చేరుకుని 11వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. 11వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉంటుందని ముందుగానే అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తె లిపారు. పోలింగ్ వంటి గంట వరకు ముగుస్తుందని అప్పటికే ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి వేచి ఉన్నట్టుయితే క్యూ లైన్ వెనుక నుండి ముందు వరకు సీరియల్ నంబర్ల స్లిప్పులు జారీ చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తదుపరి 2 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభం కావాలని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి,తహసీల్దార్,ఎంపిడిభాస్కర్,మాస్టర్‌ట్రైనర్లుపాల్గొన్నారు.

## రామప్పకాలనీలో ప్రచారం చేసిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గణపురం:**ఈ నెల 11వ తేదిన జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో భాగంగా గణపురం మండలం, చెల్పూర్ గ్రామ పంచాయతీ నుండి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దాసరి సునీత రవీందర్ గారి తరుపున మరియు 10వ వార్డు అభ్యర్థిగా కొండి కుమార స్వామి తరుపున మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు 10వ వార్డు రామప్ప కాలనీలో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర ఇంటింటికి తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థి సునీత రవీందర్ గారి బ్యాట్ గుర్తుకు, 10వ వార్డు అభ్యర్థి కొండి కుమారస్వామి గౌను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి బాధితుల సంబురాలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తమ భూములకు సరైన పరిహారం అందజేయకుండా అడ్డుకున్న అదనపు కలెక్టర్ వెంక ట్ రెడ్డి కి మా ఉసురు తగిలిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని దామెరకు చెందిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.నిన్న రూ.60 వేలు లంచం తీసుకుంటూఎసిబి కి పట్టుబడ్డ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి రైతులను చాలా ఇబ్బంది పెట్టాడని వాపోయారు. భూ పరిహారం విషయంలో మా వినతిని కనీసం పట్టించుకోలేదన్నారు. ఇన్ని రోజులకు మా రైతుల ఉసురు తగిలిందని గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులు పేర్కొన్నారు.

## సెంట్రల్ జోన్ డిసిపిని కలిసిన పాత్రికేయులు

**ప్రజాపక్షం / వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న సెంట్రల్ జోన్ డిసిపి ధార కవితను మర్యాదపూర్వకంగా కలిసి పూలే బొకే ఇచ్చి పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత మాట్లాడుతూ యువత సైబర్ క్రైమ్స్,గంజాయి వంటి చెడు మార్గాల్లో వెళ్లకుండా కాలేజీ, స్కూల్ లో అవరెన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని, యువత చెడు మార్గంలో కాకుండా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల్లో ముందుండాలని తెలిపారు. అలాగే ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తానని వెల్లడించారు. తన పరిధిలో ఉండే స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్స్ ఎలాంటి అవాంఛనీయులు సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుతామని తెలపడం జరిగింది.కాసేపు పాత్రికేయులతో పలు అంశాలు చర్చించారు. డీసీపీని కలిసిన వారిలో హనుమకొండ పాత్రికేయులు ప్రజాపక్షం క్రైమ్ రిపోర్టర్ కుక్కల రాజు,అక్షిత స్టాఫ్ రిపోర్టర్ కోడెపాక శ్రీకాంత్,పిసిడబ్ల్యూ రిపోర్టర్ సందేల రాజు పాల్గొన్నారు.

# ఈశ్వరాచారి ఆత్మాహుతికి మోదీ, రేవంత్ ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** అడగకున్నా అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో 10శాతం రిజర్వేషన్లు ఇచ్చిన మోదీ ప్రభుత్వం, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా ద్రోహం చేసిన కారణంగానే ఈశ్వర చారి ఆత్మహుతి చేసుకోవడం బాధకరమని కుమారస్వామి అన్నారు. నల్లబెల్లి అంబేద్కర్ సెంటర్‌లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరచారి చిత్రపటానికి తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు భట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, బిసి హక్కుల సాధన సమితి మండల నాయకులు కడియాల క్రాంతి కుమార్, మాటూరి హరీష్, బత్తిని ఓదేలుతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ అధికారంలోకి వస్తే జనాభా లెక్కలతో పాటు కులగణన చేసి బిసిల వాటా బిసిలకు ఇస్తామని 2014 ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి కేంద్రంలో బిసిల ఓట్లతో అధికారంలోకి మోదీ బిజెపి ప్రభుత్వం, గడిచిన పదకొండు ఏండ్ల నుంచి బిసిలకు విద్యా ఉద్యోగ ఉపాధి, చట్టసభలో, బడ్జెట్‌లో రిజర్వేషన్లు ఇవ్వకపోగా, కనీసం బిసిలకు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయకుండా బిసిలకు ద్రోహం చేయడమే కాకుండా, అగ్రకులాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 ఇచ్చిన మోడీ , తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన 42శాతం రిజర్వేషన్లు ఆమోదించకుండా తమ ప్రభుత్వం అగ్రకులాల పక్షపాత ప్రభుత్వం అనీ మోదీ ఋజువు చేసుకొన్నారన్నారు. బిసిల ఓట్లకోసం కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీ ప్రకారం అసెంబ్లీలో చట్టం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు మోదీ ప్రభుత్వం మీద ఒత్తిడి తేకుండా, నిన్న నర్సంపేట బహిరంగ సభలో రాష్ట్ర అభివృద్ధికి ఢిల్లీని ఢీ కొడతా అంటున్నాడనీ, మరీ బిసి రిజర్వేషన్ల బిల్లును సాధించడానికి ఎందుకు ఢీ కొనడం లేదన్నారు. రిజర్వేషన్ల బిల్లు సాధించకముందే ఎన్నికలకు పోవడంతో పాటు, విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు రాకుండా చేసినందుకు మనస్థాపంతో ఆత్మబలిదానం చేసుకొన్న ఈశ్వరాచారి మరణం సాక్షిగా బిసిలంతా అగ్రకుల పాలక వర్గ పార్టీల కుట్రలను ఎదుర్కోవాలన్నారు. ఈశ్వరాచారి కుటుంబానికి బిసి సంఘాలు అండగా ఉంటాయన్నారు. బిసి రిజర్వేషన్లు సాధించడానికి అగ్రకుల పార్టీల వెనకున్న బిసిలను ఒకే వేదికపై తేవడానికి ప్రతీ బిసి కృషి చేయాలే కానీ, ఆత్మబలిదానాలు చేసుకోకూడదనీ, రాబోయే రోజుల్లో బలమైన బిసి ఐక్య ఉద్యమాన్ని నిర్మించి రాజ్యాధికారంలోకి రావడమే ఈశ్వరాచారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.



## నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం గణపురం మండలంలోని రైతు వేదికలో ప్రిసైడింగ్ అధికారులు, స్టేజి 2 అధికారులకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే సిబ్బంది శిక్షణా తరగతుల్లో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 10న పోలింగ్ మెటీరియల్ తీసుకున్న తదుపరి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు అదేరోజు చేరుకుని 11 న పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్ధతిలో జరుగుతుందని, బయటికి కనిపించకుండా కంపార్ట్ మెంట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 11న ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాల్సి ఉంటుందని ముందుగానే అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రారంబానికి ముందు ముగిసిన తదుపరి ఏజెంట్లు సంతకాలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ వంటి గంట వరకు ముగుస్తుందని అప్పటికే ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగానికి వేచి ఉన్నట్టుయితే క్యూ లైన్ వెనుక నుండి ముందు వరకు సీరియల్ నంబర్ల స్లిప్పులు జారీ చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తదుపరి 2 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభం కావాలని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డా॥ కుమారస్వామి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్, మాస్టర్ ట్రైనర్లు ఎస్ శ్రీధర్, బి.రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ద్వారా నర్సంపేటకు ఒరిగిందేమీ లేదు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ముఖ్యమంత్రి పర్యటన ద్వారా నర్సంపేటకు ఒరిగిరింది ఏమిలేదని బిఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేటను ఏమి అభివృద్ధి చేశారని విజయోత్సవ సభ పెట్టారని, నిన్న ముఖ్యమంత్రి హెలిపాడ్ ల్యాండింగ్ రాజుపేట ఏరియా, ఎన్నికల కోడ్ విరుద్ధంగా ఉన్న మేము ఎవరికి ఫిర్యాదు చేయలేదని, అడుగడుగున ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని విమర్శించారు. నర్సంపేట రెండేళ్లుగా అభివృద్ధిని ఎండబెట్టారని, అన్ని వర్గాల ప్రజలకు ఎప్పుడైనా ఏం ప్రకటిస్తారో అని ఆశతో నియోజకవర్గ ప్రజలు ఉన్నారని, కాని గాడిద గుడ్డు తప్ప ఏమీ రాలేదన్నారు. సర్పంచ్ ఎన్నికలు, వార్డు సభ్యులు ఎన్నికలు ఎదుర్కోనే సత్తా స్థానిక ఎమ్మెల్యే లకు లేదా అని విమర్శించారు. పార్టీ గుర్తులు ఉంటే తప్ప ప్రత్యక్షంగా ప్రచారం లేని ఎన్నికలని, ఎన్నికల కమిషన్ రేవంత్ రెడ్డికి ఏజెంట్ గా పనిచేస్తున్నట్టు ఈ పర్యటన ద్వారా స్పష్టమైందన్నారు. మెడికల్ కాలేజ్ శంకుస్థాపన రెండోసారి చేయడం సిగ్గుచేటని, మెడికల్ కాలేజ్, హాస్పిటల్ నేనే పూర్తి చేశానని సభలోఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మీ అందరికీ తెలుసు నర్సంపేటకు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడే రింగ్ రోడ్డు ప్లాన్ చేసి రూ.5 కోట్ల రూపాయలు ఇచ్చిన టెండర్లు అయిపోయింది మీరే ఆపారన్నారు. నర్సంపేటకు వచ్చింది ఏంటి, ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు అన్నారు, నర్సంపేట నియోజకవర్గ రైతులకు సంబంధించిన సబ్సిడీ యంత్రాలు దిక్కు లేదుకదా అన్నారు. వరి, మొక్క జొన్న, పంటలు మన ప్రాంతం లో దాదాపు నష్టపోయాయని, రైతులకు రూ. 500ల బోనస్ ఖాతాలో పడింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా చెప్పారన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో రూ.1269 కోట్లు బాకి ఉన్నారని గుర్తు చేశారు. ప్రతి పంటకు నీళ్లు ఇచ్చి, కరెంటు ఇచ్చి, పంటలకు ఉచిత పెట్టుబడి, రైతుబంధు రూపంలో ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి అద్భుతంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసింది కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 11 కిలోమీటర్ల మోకాళ్ళ మీద నడిచినావు కదా పాదయాత్ర రూపంలో ఒక ముఖ్యమంత్రి పదకొండు సార్లు ప్రచారం చేశారని, ఈ అబద్ధాలు బోగస్ మాటలు, ఈ చిల్లర మాటలు ఆపాలన్నారు. మేము కట్టిన మెడికల్ కళాశాలకు రెండోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత నిన్న శంకుస్థాపన చేయించడం ఏమిటని ప్రశ్నించారు. రైతుల గురించి మాట్లాడలేదు, భరోసా ఇవ్వలేదు. నిన్నా నేడు యూరియా కష్టాలు తప్పలేదన్నారు. ఎలక్షన్స్ ఉన్నాయని రైతు బంధు ఇచ్చారు, నిన్నటి సభలో ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి పైన స్పష్టమైన హామీ ఎక్కడ కనబడలేదన్నారు. తుఫాన్ తో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారంపైన రైతులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్లు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పల్లివేట, పంబా ఆరట్టు కార్యక్రమాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం ఆధ్వర్యంలో కేరళ సాంప్రదాయాల నడుమ ఈనెల 08న పల్లివేట, 9న పంబా ఆరట్టు నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయ్యప్పస్వామి దేవాలయ కమిటి చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 08న పల్లివేట కార్యక్రమం అయ్యప్పస్వామి దేవాలయం నుండి నర్సంపేట మున్సిపాలిటి వరకు ర్యాలీ నిర్వహించి, మున్సిపాలిటి ఆవరణలో పలివేట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఈర్యాలీలో కేరళ సాంప్రదాయా నృత్యాలు, డీజే సౌండ్స్, గుర్రాలతో ర్యాలీ, విన్నూత వేషదారణలో నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మున్సిపాలిటి ఆవరణలోనే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పల్లివేట కార్యక్రమాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 09న పంబా ఆరట్టు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఈకార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తాంత్రిక పూజలు నిర్వహించి శ్రీధర్మశాస్త్ర అయ్యప్పదేవాలయం నుండి మాదన్నపేట చెరువు కట్టవరకు ర్యాలీని నిర్వహించారు. స్వామివారికి అభిషేకాల అనంతరం జలక్రీడల నిర్వహించి, పంబా సద్దిని 20వేల మందికి ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీఅధ్యక్షుడు సైప సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావికి కొవ్వొత్తులతో ఘన నివాళి



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** అంటరాని సమాజాన్ని రూపుమాపాలని కుల నిర్మూలనకై పరితపించిన యోధుడు అంబేద్కర్ అని పలువురు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో 69వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారంఎల్లాపూర్ గ్రామ అంబేద్కర్ సెంటర్ లో గ్రామ శాఖ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర తిరుపతి , ఎర్ర ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కుకొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర తిరుపతి ,ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్ సంయుక్తంగా మాట్లాడుతూ ఓటు అనే వజ్రాయుధాన్ని రాజ్యాంగం ద్వారా ప్రజలకు అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావు అని తెలిపారు.అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ దేశంలో అన్ని మతాల తెగలు దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సమన్వయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సర్వభౌమాధికారాన్ని దక్కించుకున్నందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించిన రూపశిల్పి అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిళ్ళ మధుసూదన్ గోలి విద్యాసాగర్ రెడ్డి,రెడ్డి, ,కల్వచర్ల సుదర్శన్, ఎర్ర చేరాలు, గ్రామ శాఖ ఉపాధ్యక్షుల ఆర్ రాజయ్య ,మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, నేదునూరి సునీల్ ,సాంబయ్య,మంద క్రాంతి ఎర్ర నరేష్ చిట్యాల కమలాకర్, బొర్రా. రాజశేఖర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తిగా న్యాయవాదులు ఉద్యమం

### హన్మకొండ బార్ అధ్యక్షుడు పులి సత్యనారాయణ




**ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :** భారత రాజ్యాంగ నిర్మాత, తొలి భారత న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బీర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకుని, న్యాయవాదులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని హన్మకొండ బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతినీ హన్మకొండ బార్ ఆధ్వర్యంలో సర్ధార్ పటేల్ హాల్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలాంకరణ చేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం బార్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ దేశంలో వేల ఏండ్లుగా అణచివేతకు, అంటరాని తనానికి, దోపిడీకి గురవుతున్న వర్గాల విముక్తి కోసం అంబేద్కర్ పోరాడన్నారు. మనిషిని మనిషిగా చూసే సమసమాజ నిర్మాణం కోసం జీవితాంతం పరితపించి, మానవత్వ విలువలతో కూడిన గొప్ప భారత రాజ్యాంగాన్ని రూపొందించారని ఆయన కొనియాడారు. నిరంతరం దోపిడీకి అలవాటు పడిన కొన్ని ఆధిపత్య శక్తులు కులం, మతం పేరుతో రాజకీయాధికారాన్ని దుర్వినియోగం చేస్తూ..తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకుంటూ.. ఈ దేశ మూలవాసులైన బహుజనులను శాశ్వతంగా బానిసలుగా మార్చుకునేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైన బహుజనులు మేల్కొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోలేకపోతే భవిష్యత్ లో అనేక ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు దుస్సా జనార్థన్, బైరుపాక జయకర్, ముద్దసాని సహోదర్ రెడ్డి, గుడిమల్ల రవి కుమార్, హన్మకొండ బార్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చల్ల రాజేంద్ర ప్రసాద్, అంబేద్కర్, వెంకట్, దండు మోహన్, శ్రీనివాస్, కార్తీక్, కృష్ణస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పోటీలో గెలిచేదెవరు? నిలిచేదెవరు?

## ముల్కనూర్ సర్పంచ్ ఫలితాలు ప్రతిపక్షాలకే సానుకూలం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్, వార్డు మెంబర్లు వారి విజయాల పట్ల కసరత్తులు చేస్తున్నారు.ఈ ఎన్నికలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. పొలం పనులు కూడా అంతంత మాత్రంగా ఉండడంతో ప్రజలు ఎక్కువగా ప్రచారం వైపు వెళుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో గత 40 సంవత్సరాలుగా రానటువంటి జనరల్ స్థానాన్ని మొట్టమొదటిసారి రావడంతో దాదాపుగా 12 మంది వరకు నామినేషన్లు వేసిన కేవలం ముగ్గురు మాత్రమే బరిలో నిలిచారు. ఇక్కడ ఇద్దరి మధ్యలోనే పోటీ నెలకొంది కాంగ్రెస్ వర్సెస్ భీఆర్ఎస్ గ్రామంలోని రెండు పార్టీలకు చెందిన నాయకులు పార్టీ పోటీగానే చూస్తున్నాయి. అయితే ఎవరు అధికారంలో ఉన్న గత 20 సంవత్సరాలలో అధికార పార్టీకి గత నాలుగు సర్పంచ్ల ఎన్నికలలో ఫలితాలు కొంత అనుకూలంగా లేదు. మండలం మొత్తం అధికార పక్షానికి ఎక్కువగా సీట్లు గెలవడం మామూలే కానీ ముల్కనూర్ లో జరిగే ఎలక్షన్లలో ప్రతిసారి సర్పంచ్ ఎన్నిక ప్రతిపక్షాని కే వరిస్తుంది. గత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రెస్ కొమురయ్య గెలుపొందడం జరిగింది.అధికారంలో టిఆర్ఎస్ ఉండడం తెలిసిందే అంతకు ముందు టిఆర్ఎస్ అభ్యర్థిగా వంగ రవీందర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా గెలుపొందడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా టిడిపి నుండి పడాల గౌతం గెలుపొందడం జరిగింది. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో వంగ అరుణ టిఆర్ఎస్ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది. గత నాలుగు ఫలితాలు చూసినట్లయితే అధికార పక్షానికి చెందిన అభ్యర్థి ఒక్క మారు కూడా గెలుపొందలేదు ఈ విషయంలో అధికార పార్టీ పాత ట్రెండును అధిగమించి గెలుపొందుతుందో లేదో చూడాలి. సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇరువురు కూడా యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్నటువంటి నాయకులే ఎవరు గెలిచినా కొత్త ముఖంగానే చూస్తారు. అదేవిధంగా ప్రభుత్వ చేపట్టిన పనులు కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా హామీలను అందించి గ్రామాభివృద్ధి కృషి చేస్తానని తాము చేయబోయే పనులే తమను గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జాలి ప్రమోద్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా గతంలో చాలామందికి వృద్ధులకు వికలాంగులకు వారికి పెన్షన్లు ఇప్పించడం రైతు బంధు రానివారికి సహకరించడం తన చేతనైన సహాయం చేయడం జరిగిందని ఆ పనులన్నీ నన్ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి దార్న శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా మరో రెండు రోజుల్లో ప్రచారం మగియనుండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

## ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: సిఐ



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఐసి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండలంలోని బెగ్లూర్ గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేఛ్చాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సహాకరించాలని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి దేవ్వషపూరిత పోస్టులు పెట్టరాని అన్నారు.ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఎస్సై పవన్ కుమార్,శశాంక్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**పలిమెల మండలంలోని పంకేన కస్తూరిబా పాఠశాలలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.సైబర్ నేరాలపై అవగాహన కోసం చేపట్టిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ఆరు వారాల ప్రచార కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సైబర్ సారథి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో పూపు పా వ్యక్తిగత సమాచారాన్ని అజాగ్రత్తగా ఇతరులతో పంచుకోనని,ఆర్‌లైన్‌లో తెలియని లికులు నొక్కడం లేదా అనుమానాస్పద ఫోన్కాల్‌సకు స్పందించనని,ధృవీకరణ లేకుండా ఆర్‌లైన్‌లో ఎవరికీ డబ్బులు బదిలీ చేయనని,సైబర్‌స్మార్ట్‌గా ఉండి అవగాహనను పంచి సైబర్ సురక్షిత తెలంగాణాను నిర్మిస్తానని ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా హెల్ప్‌లైన్ నంబర్ 1930,గోల్డెన్ అవర్ రిపోర్టింగ్,తక్షణమే ఫిర్యాదు,చేస్తే పొందే ప్రయోజనం,పిఓహెచ్ రోజుకు అందుతున్న కాల్స్ ఎన్ని,ఇంత మొత్తం నష్టం జరుగుతుంది. ఏఐ చాట్‌బాట్,ఏఐ ఏజెంట్ ఉపయోగించిన రిపోర్టింగ్ సమయాన్ని ఎంత వరకు తగించవచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠవాల ఉపాధ్యాయులు ,సివిల్,టిజిఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమేశ్వర ఆలయంలో కలెక్టర్ దంపతుల పూజలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మన్న, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్ కుమార్, నాగరాజు, ఆలయ సిబ్బంది రమేష్, ఓం ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** చదువును ఆయుధంగా చేసుకుని తన జీవితంలో ముందుకుసాగి.. భారతదేశం గర్వించే భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ అని, ఆయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ధూల్మిట్ట గ్రామ ప్రస్థుతం సర్పంచ్ గా పోటీలో ఉన్న గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, మాజీ జడ్పిటీసి, ప్రస్థుతం సర్పంచ్ గా పోటీలో ఉన్న నాచగొని పద్మావెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు సుద్దాల రేణుక నర్సింహులు, దుబ్బుడు దీపికావేణుగోపాల్ రెడ్డి, ఎమార్పిఎస్ సీనియర్ నాయకులు సుందరగిరి బాస్కర్ అన్నారు. ధూల్మిట్ట మండలం కేద్రంతో పాటుగా, జాలపల్లి, కూటిగల్ , లింగాపూర్‌తో పాటుగా అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ధూల్మిట్ట మండలకేంద్రంలో స్థానిక ఆంబేద్కర్ చౌరస్తాలో వివిధ యువజన, కుల సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రాహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు వివిధ పార్టీల నాయకులు అలాగే కాంగ్రెస్ పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్, అంబేద్కర్, మరియు వివిధ కుల, యువజన సంఘాల నాయకులు, మాజీ వార్డు సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## దేవాలయం సమీపంలో మొబైల్ కమ్యూనికేషన్ ఏర్పాటు



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలో మొబైల్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేయాలని కొమురవెల్లి బిజెపి మండల నాయకులు కేంద్ర బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి గారిని హైదరాబాద్ వారి నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతికి నూతనంగా ప్రారంభోత్సవం కానున్న శ్రీ కొమురవెల్లి మల్లికార్జున రైల్వే స్టేషన్ పనులను వివరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను కేంద్రమంత్రికి అందజేయడం జరిగింది.జాతర సమయంలో మూడు నెలలపాటు స్థానిక వర్తక వ్యాపార వర్గాలు, వివిధ ప్రాంతాల నుండి దర్శనార్థం వస్తున్న మల్లన్న భక్తులు మొబైల్ కమ్యూనికేషన్ వ్యవస్థ వలన ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను వివరించగా మొబైల్ అపరేటర్లకు మెరుగైన కమ్యూనికేషన్ కొమురవెల్లిలో ఉండేలా ఆపరేటర్లకు ఆదేశాలు జారీ చేసి మొదటివారం జాతర సమయానికి మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బూర్గోజు స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల్ దేవి శ్రీనివాస్ సీనియర్ నాయకులు ఎక్కల్ దేవి మధు, బూర్గోజు నాగరాజు, పాశం భరత్, తదితరులు పాల్గొన్నారు.

## బలిదానంతోనైనా బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** బిసి లకు రిజర్వేషన్లు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారనే ఆవేదనతో మనస్థాపం చెందిన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ సాయి ఈశ్వరచారి ఆత్మ బలిదానం చేసుకోవడం బాధాకరమని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర బాధ్యులు పెండోట చక్రపాణి, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, జక్కోజు కోటేశ్వర్ రావులు ఆవేదన వ్యక్తం చేసారు.బిసి రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వరా చారి ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం హనుమకొండ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ టైలర్ స్ట్రీట్ లో సంఘ ఉపాధ్యక్షలు కొత్తగట్టు వీరబ్రహ్మచారి అధ్యక్షతన దివంగత సాయి ఈశ్వర చారికి నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించారు.ముందుగా నాయకులు సాయి ఈశ్వర చారి చిత్రపటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించి నినాదాలు చేసారు. ఈ సందర్బంగా చక్రపాణి, విష్ణువర్ధన్, కోటేశ్వర్ రావు మాట్లాడుతూ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం చేసుకోగా నేడు బిసి రిజర్వేశన్ల కోసం మరో విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ సాయి ఈశ్వర చారి బలిదానం చేసుకోవడం బాధాకరమన్నారు.సాయి ఈశ్వరాచారి మృతికి కాంగ్రెస్, బిజెపి పార్టీలే నైతిక బాధ్యత వహించాలని,ఇది ముమ్మాటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హత్యగానే బిసి సమాజం పరిగణిస్తుందన్నారు.సాయి ఈశ్వరాచారి మృతితోనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి బిసి రిజర్వేషన్ల చట్టాన్ని రాజ్యాంగం ద్వారా 9వ షెడ్యూల్లో చేర్పించి, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయాలన్నారు. బిసి సమాజానికి రిజర్వేషన్లను కల్పించడం కోసం ఆత్మహుతి చేసుకున్న సాయి ఈశ్వరాచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలన్నారు. కటుకోజ్వల సత్యనారాయణ,జక్కోజు కోటేశ్వర్ రావు, స్వర్ణకార సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు..

**ప్రజాపక్షం/కోహెడ:**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయలని గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్ అన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతే డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని మైనర్ పిల్లలకు తల్లిందండ్రులు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు.మధ్యం సేవించి వాహనాలు నడపరాదని వాహన దారులు డ్రైవింగ్ లైసెన్సుతో పాలు వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉండాలని సూచించారు.మద్యం చేవించి వాహనాలు నడపరాదని రోడ్డు నిబంధనలను పాటించి ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు..

**ప్రజాపక్షం/కోహెడ:**భారత రాజ్యాంగా నిర్మాత డా.బాబాసాహేబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద మల్లేశం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా దళిత ఇతర కుల సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాలులర్పించి మాట్లాడారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో ఉన్న రాజ్యాంగం కంటే చాలా గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నాల లక్ష్మణ్,మంద రాజయ్య,బందెల బాలకిషన్,వేల్పుల వెంకట స్వా,వేల్పుల శంకర్,ఖమ్మం రమేష్,పేర్యాల సాగర్ రావు,వేల్పుల నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో...**భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహేబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాలర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,బోనగిరి,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**భూపాలపల్లిలో:**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాల వేసి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సెగ్గం సిద్ధు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**దేవరుప్పులలో:** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో నాయకులు భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమేష్, సీనియర్ నేత యాకస్వామి, నాయకులు పాల్గొన్నారు.